మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

www.namasthehyderabad.in

తెలుగు దిన పత్రిక

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :69 ఎడిటర్: గొడిశాల సోమయ్య మంగళవారం 06-08-2024 పేజీలు :4 వెల : 2రూ

విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను

సీనియర్‌లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం

Ph: 93474 45050



## అమెరికాకు మీరే ఆయువుపట్టు

నమస్తే హైదరాబాద్ : రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు తీసుకురావడంలో భాగస్వాములు కావాలని ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అమెరికాలోని తెలుగు రాష్ట్రాల ప్రవాసులకు పిలుపునిచ్చారు. న్యూజెర్సీలో ఆదివారం జరిగిన ప్రవాసుల ఆత్మీయ సమ్మేళానికి వేలాది మంది తరలివచ్చారు. ఈ సందర్భంగా దారిపొడవునా భారీ ర్యాలీతో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ "తెలంగాణ మీ జన్మభూమి, మీ దేశంలో మీరు పెట్టిన ప్రతి పెట్టుబడికి తప్పకుండా ప్రయోజనం ఉంటుంది. అంతకు మించిన అత్యుత్తమ ప్రతిఫలం ఉంటుంది. మన ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకుంటే అంతకు మించిన సంతృప్తి బోనస్ గా లభిస్తుంది..' అని ఎన్నారైలలో ఉత్సాహం నింపారు. గత సంవత్సరం టీపీసీసీ అధ్యక్షుని హోదాలో అమెరికాకు వచ్చాను. పదేండ్ల పాటు సాగిన దుష్పరిపాలనకు, విధ్వంసాలకు విముక్తి పలికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే మళ్లీ వస్తానని చెప్పాను. నేను ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాను" అన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని ముఖ్యమంత్రి పునరుద్ఘాటించారు. ఇప్పటికే రైతులు, మహిళలు, యువకుల సంక్షేమం, అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీతో పాటు, ఇన్ పుట్ సబ్సిడీగా రైతు భరోసా, నిరుద్యోగులకు ఉద్యోగాలు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ.500కు వంట గ్యాస్ సిలిండర్, నిరుపేదలకు 200 యూనిట్ల ఉచిత గృహ విద్యుత్తు, ఉపాధ్యాయులకు పదోన్నతులు, విద్యార్థులకు నాణ్యమైన విద్య పథకాలను అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఇది ప్రారంభం మాత్రమే అని.. భవిష్యత్తు ప్రణాళికలతో తమ ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు.

2లో

## తెలంగాణ స్కిల్ వర్సిటీ చైర్మన్‌గా ఆనంద్ మహీంద్ర

### -వెల్లడించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



నమస్తే హైదరాబాద్ : వాషింగ్టన్: అగ్రరాజ్యం అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. తెలంగాణ ఏర్పాటు చేయబోతున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి చైర్మన్‌గా మహీంద్రా అండ్ మహీంద్రా గ్రూప్ చైర్మన్ ఆనంద్ మహీంద్ర పేరును ప్రకటించారు. ఆనంద్ మహీంద్రాను ఈ మేరకు నియమించబోతున్నట్టు అమెరికాలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ మేరకకు త్వరలోనే అధికారికంగా ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. కాగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవలే అసెంబ్లీ వేదికగా ప్రకటించారు. ఈ మేరకు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు స్కిల్ వర్సిటీ బిల్లును శాసనసభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లుపై చర్చ జరిగింది. వర్సిటీలో 17 కోర్సులు ప్రవేశపెట్టి, ప్రత్యేక శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. యువత వద్ద కేవలం సర్టిఫికెట్లు మాత్రమే ఉంటే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దొరకడం కష్టంగా మారిందనే విషయాన్ని గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం.. పోటీ ప్రపంచానికి అనుగుణంగా నైపుణ్యాలు పెంపొందించడమే లక్ష్యంగా ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేయబోతోంది. యూనివర్సిటీలో యువతకు సాంకేతిక నైపుణ్యాలు నేర్పించనున్నారు.

## కవితకు బెయిల్‌పై సర్వత్రా ఉత్కంఠ..



నమస్తే హైదరాబాద్ : న్యూఢిల్లీ, ఆగస్టు 5 : ఢిల్లీ మద్యం కుంభకోణం సీబీఐ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు డిఫాల్ట్ బెయిల్‌పై ఈరోజు రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరుగనుంది. నిర్దేశిత 60 రోజుల గడవులో పూర్తి స్థాయి ఛార్జ్‌షీట్‌ను దాఖలు చేయడంలో సీబీఐ విఫలం అయ్యిందని జూలై 8న కవిత తరపు న్యాయవాదులు వాదనలు వినిపించిన విషయం తెలిసిందే. లిక్కర్ కేసులో కవితను ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే..ఢిల్లీ లిక్కర్ కేసు ఈడీ కేసులోనూ కవితకు జ్యుడీషియల్ రిమాండ్‌ను ఆగస్టు 13 వరకు కోర్టు పొడిగించింది. ప్రస్తుతం కవిత తీహార్ జైల్లో ఉన్నారు.కాగా.. జూలై 22న జరిగిన విచారణలో సీబీఐ కవితను 2024 ఏప్రిల్ 11న అక్రమంగా అరెస్టు చేసిందని ఆమె తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. జూన్ 7న సీబీఐ అసంపూర్తి ఛార్జ్ షీట్ దాఖలు చేసిందని కవిత తరపు న్యాయవాదులు కోర్టుకు వెల్లడించారు. సీబీఐ చార్జ్‌షీటులో తప్పులు ఉన్నాయని కోర్టు కూడా పేర్కొంది. సీఆర్పీసీ167(2) ప్రకారం కవిత డిఫాల్ట్ బెయిల్ పొందే హక్కు ఉందని...

2లో




నమస్తే హైదరాబాద్ : మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. కాళేశ్వరంలో భాగమైన మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజ్ వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించగా.. బీఆర్ఎస్‌పై అధికార పార్టీ తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టు విషయంలో ఏకంగా లక్ష కోట్ల అవినీతి జరిగిందని.. డిజైన్‌తో పాటు నిర్మాణం, నిర్వాహణల్లో లోపాల వల్లే మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజ్ జరిగిందంటూ తీవ్ర ఆరోపణలు చేసిన విషయం తెలిసింది. ఈ మేరకు.. నేషనల్ డ్యాం సేఫ్టీ అధికారుల బృందం కూడా ఇలాంటి నివేదికనే ఇవ్వటం గమనార్హం. దీంతో.. ప్రభుత్వం ఈ డ్యామేజీ వ్యవహారంపై జ్యుడీషియల్ కమిటీ వేసి విచారణ జరుపుతున్న విషయం తెలిసిందే. ఓవైపు జ్యుడీషియల్ కమిటీ విచారణ జరుగుతుండగా.. కేసీఆర్‌కు న్యాయస్థానం నుంచి నోటీసులు రావటం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజ్ వ్యవహారంలో భూపాలపల్లి ప్రిన్సిపల్ సెషన్స్ కోర్టు కేసీఆర్, హరీష్ రావు సహా మొత్తం 8 మందికి నోటీసులు జారీచేసింది. నాగవెల్లి రాజలింగమూర్తి దాఖలు చేసిన రివిజన్ పిటిషన్‌ను స్వీకరించిన కోర్టు.. సెప్టెంబరు 5న విచారణ జరపనున్నట్లు పేర్కొంది. విచారణకు రావాల్సిందిగా 8 మందికి నోటీసులు జారీచేసిందిగతంలో భూపాలపల్లి ఫస్ట్ క్లాస్ ప్రిన్సిపల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో విచారణ జరిగిన అనంతరం రివిజన్ పిటిషన్ దాఖలు చేయడంతో.. ప్రిన్సిపల్ సెషన్స్ జడ్జి విచారణ జరుపనున్నారు. మేడిగడ్డ బ్యారేజీ డ్యామేజ్‌పై గతేడాది అక్టోబరు 25న స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని.. ఆ తర్వాత జిల్లా ఎస్పీకి, డీజీపీకి కూడా కంప్లైంట్ చేసినట్టు తెలిపారు. అయితే.. ఎఫ్ఐఆర్ నమోదు చేయకపోవడంతో పాటు ఎలాంటి చర్యలు తీసుకోనందున కోర్టును ఆశ్రయించినట్టు నాగవెల్లి రాజలింగమూర్తి పిటిషన్‌లో పేర్కొన్నారు.మొదట ఫస్ట్ క్లాస్ ప్రిన్సిపల్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ వేస్తే కొట్టేసిందని.. దానికి కారణాలను కూడా తనకు తెలియజేయలేదని రాజలింగమూర్తి తెలిపారు. విధిలేని పరిస్థితుల్లో హైకోర్టును ఆశ్రయించానని.. ఆ తర్వాత రివిజన్ పిటిషన్‌ను జిల్లా కోర్టులో దాఖలు చేయాల్సిందిగా

2లో

## కూకట్‌పల్లిలో భవనం పైనుంచి పడి హెడ్ కానిస్టేబుల్ మృతి..




2లో

## సుప్రీంకోర్టులో కేసు వేస్తాం..!!




నమస్తే హైదరాబాద్ : ఢిల్లీ: పార్టీ మారిన ఎమ్మెల్యేలను ఉపేక్షించకూడదని బీఆర్ఎస్ పార్టీ నిర్ణయం తీసుకుంది. ఆ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయించేవరకు ఊరుకోబోమని కంకణం కట్టుకుంది. ఈ మేరకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ఆ ధ్వర్యంలో నేతలు ఢిల్లీ వెళ్లారు. అక్కడ రాజ్యాంగ నిపుణులు అయిన న్యాయవాదులతో చర్చలు జరిపారు.

# అమెరికాకు మీరే ఆయువుపట్టు.

తమ పరిపాలనపై ఎలాంటి అపోహలు, ఆందోళనలకు తావు లేదని, భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని సమ్మిళిత ఆర్థిక వృద్ధిని వేగంగా సాధించే తమ ప్రభుత్వం కొత్త పారిశ్రామిక విధానాన్ని తీసుకు వస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. నిధుల సమీకరణతో పాటు ఎక్కువ మందికి ఉపాధి కల్పన, నైపుణ్యాల వృద్ధికి అందులో సమానమైన ప్రాధాన్యమిస్తామని చెప్పారు. 'ఎన్నికల ముందు మాపై ఎంతో విష ప్రచారం జరిగింది.. గిట్టని వాళ్లందరూ అసలు కాంగ్రెస్ అధికారంలోకి రాదని అన్నారు. వచ్చినా అది ఉండనే ఉండదన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో అభివృద్ధి మందగిస్తుందంటూ లేని పోని అపోహలు కల్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే వాళ్లకు తగిన బుద్ధి చెప్పాం. అబద్ధాలకోరుల మాటలు తప్పని మరోసారి నిరూపిస్తాం. హైదరాబాద్‌ను భారతదేశంలోనే కాదు.. ప్రపంచంలోనే అగ్రగామి నగరంగా అభివృద్ధి చేసేందుకు పోటీ పడతాం%ॆ%' అని సీఎం ప్రకటించారు. మీ నైపుణ్యాలు, మీ ప్రతిభా పాటవాలతో అమెరికాను పటిష్టంగా, సంపన్నంగా మార్చారని ప్రవాసులను ముఖ్యమంత్రి అభినందించారు. ఇకపై తెలంగాణకు మీ సేవలు అందించాలని స్వాగతించారు. తెలంగాణలో మెట్రో కోర్ అర్బన్ తో పాటు , సెమీ అర్బన్, రూరల్ క్లస్టర్లుగా విభజించి పెట్టుబడులకు ప్రత్యేకమైన వ్యవస్థలను రూపొందిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా అమెరికాలోని ఈస్ట్ కోస్ట్ ఇండియన్ కమ్యూనిటీకి చెందిన పలువురు ముఖ్యులతో సీఎం మాట్లాడుతూ, హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ తరహాలో నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచ స్థాయి మాస్టర్ ప్లాన్ తో హైదరాబాద్ ను అత్యున్నత స్థాయి నగరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. హైదరాబాద్ ను అభివృద్ధి చేసేందుకు మీరందరూ కలిసి రావాలని ప్రవాసులకు సీఎం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న కృషిని ఎన్నారైలు అభినందించారు. హైదరాబాద్ అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను, భవిష్యత్తు ప్రణాళికలను అందరూ ప్రశంసించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలనే ప్రచారంలో ప్రభుత్వంతో కలిసి పాల్గొంటామని హామీ ఇచ్చారు. అంతకుముందు తెలంగాణ సంస్కృతిని చాటిచెప్పే పాటలు, నృత్యాలతో కూడిన భారీ ప్రదర్శనను చిన్నారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఓవర్సీస్ కాంగ్రెస్ పార్టీ అమెరికా అధ్యక్షుడు మొహిందర్ సింగ్ గిల్జియాన్ మాట్లాడుతూ.. 'మిమ్మల్ని ముఖ్యమంత్రిగా చూడాలన్న మా కోరిక నెరవేరింది. ఇప్పుడు రాహుల్ గాంధీని భారత ప్రధానిని చేయడానికి మనమందరం కష్టపడాలి%ॆ%' అన్నారు. సాఫ్ట్‌వేర్, ఫార్మా, వ్యాక్సిన్‌లు, హెల్త్‌కేర్, అర్టిఫిషియల్ రంగాల్లో తెలంగాణ బలమైన స్థావరంగా ఎదగాలని ఆకాంక్షించారు.

# కేసీఆర్‌కు కోర్టు నోటీసులు..

సూచించడంతో ఇప్పుడు పిటిషన్ వేసినట్టు రాజలింగమూర్తి పేర్కొన్నారు. బ్యారేజీలోని ఏడో బ్లాకులో పిల్లర్ భూమిలోకి కుంగిపోవడం, పెద్ద శబ్దంతో ఒక పిల్లర్‌కు పగుళ్లు రావడంతో అసిస్టెంట్ ఇంజినీర్ స్థానిక పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారని తెలిపారు. ఇందులో తీవ్రవాద శక్తుల ప్రమేయం ఉందనే అనుమానాన్ని వ్యక్తం చేస్తూ.. పోలీసులు ఐపీసీ సెక్షన్ 427 ప్రకారం ఎఫ్ఐఆర్ నమోదు చేశారని.. మరుసటి రోజే దాన్ని క్లోజ్ చేశారని పిటిషనర్ గుర్తుచేశారు.


# కవితకు బెయిల్‌పై సర్వత్రా ఉత్కంఠ..

ఏడు ఏళ్ళ శిక్ష పడే కేసులో 60 రోజుల వరకు మాత్రమే కస్టడీకి అవకాశం ఉందని... తాము డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసిన జూలై 6 తేదీ నాటికి కవిత 86 రోజుల కస్టడీ పూర్తి అయ్యిందని ఢిల్లీ కోర్టులో కవిత తరపు న్యాయవాదులు గతంలో వాదనలు వినిపించారు.

# కూకట్‌పల్లిలో భవనం పైనుంచి పడి హెడ్ కానిస్టేబుల్ మృతి..

హైదరాబాద్: కూకట్‌పల్లిలో దారుణ ఘటన చోటు చేసుకుంది. కూకట్‌పల్లి దేవినగర్‌లో భవనం పైనుంచి పడి ఓ హెడ్ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయారు. రాచకొండ కమిషనరేట్ కంట్రోల్ రూమ్‌లో శేఖర్ సీఐగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే పుట్టిన రోజు వేడుకల సందర్భంగా సీఐ శేఖర్.. దేవినగర్‌లోని తన ఇంటికి స్నేహితులను ఆహ్వానించారు. ఈ పార్టీకి 30మంది రాగా అందులో 10మంది పోలుసులు ఉన్నారు. అయితే భోజనం చేస్తున్న సమయంలో హెడ్ కానిస్టేబుల్ డేవిడ్ ప్రమాదవశాత్తూ మూడో అంతస్తు నుంచి కిందపడిపోయారు. తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతిచెందారు. దీంతో జన్మదిన వేడుకలు కాస్త విషాదంగా ముగిశాయి. బాధిత కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కూకట్‌పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు




నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి) :చెట్లు ప్రగతికి మెట్లు అనే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్కరూ చెట్లు నాటితే తమ చుట్టూ పక్కల ప్రాంతాలు సస్యశ్యామలంగా ఉంటాయని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్పల్లి నియోజకవర్గంలోని కె.పి.హెచ్.బి. కాలనీ బాలనగర్ డివిజన్లోని దిల్ కుష్ నగర్లో స్థానిక కార్పొరేటర్లు మందడి శ్రీనివాసరావు, రవీందర్ రెడ్డితో కలిసి జిహెచ్ఎంసి వారు ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేశామని, దానివలన కాలనీ ప్రాంతాలు సస్యశ్యామలంగా నిలుస్తున్నాయన్నారు. అందులో భాగంగానే జిహెచ్ఎంసి కూకట్ పల్లి, మూసాపెట్ సర్కిల్ లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో మొక్కలు నాటమని అన్నారు. ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి తమ చుట్టూ పక్కల ప్రాంతాలు సస్యశ్యామలంగా ఉండే విధంగా చూడాలని ఎమ్మెల్యే కోరారు.

# తెలుగు విశ్వవిద్యాలయంకు పాల్కురికి సోమనాథుని పేరు!

–సోమనాథ కళా పీఠం విజ్ఞప్తి!



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి): తెలుగు విశ్వవిద్యాలయంకు తెలంగాణ ఆదికవి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని సోమనాథ కళా పీఠం సాహిత్య సాంస్కృతిక వేదిక సోమవారం పాలకుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం పేరు మార్పు అంశాన్ని ఇటీవల శాసనసభలో ప్రస్తావించిండ్రు. తెలంగాణ మలిదశ ఉద్యమం నాటి నుంచీ తెలంగాణ వాదులు ఈ విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టాలని బలంగా కోరుతున్నరు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను నెరవేర్చటానికి కట్టుబడి ఉన్న ముఖ్యమంత్రి సానుకూల నిర్ణయం తీసుకోగలరని పీఠం విశ్వాసం వ్యక్తం చేసింది. సురవరం ప్రతాపరెడ్డి పేరును పాలమూరు విశ్వవిద్యాలయానికి పెట్టవచ్చునని సూచించింది. సాహిత్యాభిమానులు, సబ్బండ వర్గాలు, సమస్త రాజకీయ పక్షాలు ప్రభుత్వానికి తెలియ చెప్పి తెలుగు విశ్వవిద్యాలయానికి పాల్కురికి సోమనాథుని పేరు పెట్టించాలని పీఠం పిలుపు నిచ్చింది. సమావేశంలో గౌరవ సలహాదారు వీరమనేని వెంకటేశ్వర్ రావు, అధ్యక్షుడు డాక్టర్ రాపోలు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు మార్గం లక్ష్మీనారాయణ, కార్యదర్శి ఇమ్మడి దామోదర్, సహాయ కార్యదర్శులు జక్కుల రవీందర్, మామిండ్ల రమేశ్ రాజా, కోశాధికారి రాపాక విజయ్, కార్యవర్గ సభ్యులు గుమ్మడిరాజుల సాంబయ్య, గూడూరు లెనిన్, డాక్టర్ రాపోలు వెంకటేశ్వర్లు, రాపాక రమేశ్, బజ్జూరి వేణుగోపాల్, మేరుగు మధుసూదన్ పాల్గొన్నరు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## ఆరోగ్య విస్తరణ అధికారి తాడూరు వెంకన్న




నమస్తే హైదరాబాద్ తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 5 :తుంగతుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల నందు వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పై ఆరోగ్య విస్తరణ అధికారి తాడూరి వెంకన్న మాట్లతు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రతలు తీసుకోవాలని, వర్ష కాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా వ్యాధులు ఒకరి నుండి మరొకరికి కుట్టి వ్యాప్తి చేస్తాయని, ముఖ్యంగా ఈ వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన,కలుషితమైన ఆహారం పదార్థాలు , ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన , టైఫాయిడ్,నీళ్ల విరేచనాలు,బంక విరేచనాలు, కలరా సంభవించే అస్కారం ఉన్నందున వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, నీళ్ళు కాచి వడబోసి త్రాగాలని అవగాహణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సంధ్యారాణి, హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న, యాదగిరి,చారి, ఏఎన్ఎం లు భారతి శైలజ , ఉపాధ్యాయులు,ఆశ కార్యకర్తలు,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో సగరుల చైతన్యాన్ని ప్రదర్శిస్తాం

## సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర




నమస్తే హైదరాబాద్, శేర్లింగంపల్లి న్యూస్ : రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్రవ్యాప్తంగా సగరుల రాజకీయ చైతన్యాన్ని ప్రదర్శిస్తామని తెలంగాణ సగర సంగం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర అన్నారు. గచ్చిబౌలిలోని సగర సంఘం రాష్ట్ర కార్యాలయంలో జరిగిన సగర సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం పలు కీలక నిర్ణయాలను తీర్మానించింది. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర మాట్లాడుతూ ధన బలం లేక చట్టసభల్లో అడుగు పెట్టడానికి అవకాశం లేని తమ జాతి భవిష్యత్తు రాజకీయాలను శాసించే




విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలలో వార్డు మెంబర్లుగా, సర్పంచులుగా, ఎంపీటీసీలుగా, జెడ్పిటిసిలుగా, ఎంపీపీలుగా, జెడ్పి చైర్మన్ లుగా, కౌన్సిలర్లుగా, కార్పొరేటర్లుగా, చైర్మన్లుగా రాష్ట్రవ్యాప్తంగా పోటీ చేసి మెజారిటీ స్థానాలలో విజయం సాధించడం కోసం తమ ప్రయత్నం కొనసాగిస్తామని అన్నారు. వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న సగరులు రాబోయే ఎన్నికలకు సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ప్రధాన రాజకీయ పార్టీల నాయకులు సగరులకు మెజారిటీ స్థానాలలో అవకాశాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. సగరులను విస్మరించే ఏ రాజకీయ పార్టీనైనా ఓడించడం కోసం తమ ప్రయత్నం ఉంటుందని, సగరులను గుర్తించి అవకాశాలు కల్పించే ఏ రాజకీయ పార్టీనైనా ఆదరించడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న లక్షలాదిమంది సగరులు రాజకీయంగా రాణించేందుకు త్వరలోనే రాష్ట్ర రాజధాని హైదరాబాదులో వేలాది మందితో 'సగర చైతన్య సదస్సు' నిర్వహిస్తామని ప్రకటించారు. సగరులను చైతన్యపరిచే లక్ష్యంతో కాల పరిమితి పూర్తయిన జిల్లాలలో త్వరలోనే తిరిగి నూతన కమిటీలను ఏర్పాటు చేసి సంఘాన్ని మరింత బలోపేతంగా నిర్మాణం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ముత్యాల హరికిషన్ సగర, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌరక్క సత్యం సగర, రాష్ట్ర కోశాధికారి వడ్లకొండ కుమారస్వామి సగర, రాష్ట్ర సంఘం ముఖ్య సలహాదారులు ఆర్.బి ఆంజనేయులు సగర, సగర ఆత్మగౌరవ భవన వెల్ఫేర్ ట్రస్ట్ చైర్మన్ అస్కాని మారుతి సాగర్, రాష్ట్ర యువజన సంఘం అధ్యక్షులు మర్క సురేష్ సగర, ప్రధాన కార్యదర్శి ఉప్పరి మహేందర్ సగర, కోశాధికారి సాయి గణేష్ సగర, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు గాండ్ల స్రవంతి సగర, ప్రధాన కార్యదర్శి అతినారపు విజయలక్ష్మి సగర, కోశాధికారి సూర జయమ్మ సగర, రాష్ట్ర పాలకమండలి సభ్యులతో పాటు 24 జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, కోశాధికారులు, రాష్ట్ర యువజన సంఘం, మహిళా సంఘం కమిటీల సభ్యులు హాజరయ్యారు.

# పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి పై చర్చకు సిద్ధమా-బీజేపీ మండల అధ్యకుడు



నమస్తే హైదరాబాద్( పాలకుర్తి ప్రతినిధి): కొంతమంది ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డిఅనుచరులు బీజేపీ పై చేసిన ఆరోపణలకు సమాధానం చెపుతూ పేదల డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కొరకు మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు క్యాంపు ఆఫీస్ ముట్టడించిన ఘనత బీజేపీ దే అనే వాస్తవం తెలుసుకోవాలని బీజేపీ పాలకుర్తి మండల అధ్యక్షుడు దుంపల సంపత్ అన్నారు. పాలకుర్తి ఎమ్మెల్యే గారు మీరు చెప్పే రాకెట్ వేగం అభివృద్ధి లో ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవని స్వయంగా అసెంబ్లీ లో ప్రస్తావించిన విషయం మీకు తెలియదా అన్నారు. ప్రభుత్వ ఇంటర్, పాలిటెక్నిక్, డిగ్రీ కళాశాలల ఏర్పాటుకోసం దీక్షలు చేసిన ఘనత పాలకుర్తి బీజేపీదని అలాగే తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల రాయపర్తి కొడకండ్ల దేవరుప్పులల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాలల కోసం ఉద్యమాలు చేసి సాధించిన ఘనత ఏబీవీపీదని ఈ చరిత్ర తెలుసుకొని మాట్లాడితే బాగుటుందనీ బీఆర్ఎస్ అధికారంలో ఉన్న చోట మోట నాయకులంతా కాంగ్రెస్ లో చేరడంతో వాళ్ళ హామీలైన మినీ ట్యాంక్ బండ్,100 పడకల ఆసుపత్రి, మినీ టెక్స్టైల్ పార్క్ అని బీ ఆర్ ఎస్ ఏజెండా మాట్లాడుతున్నారు, తప్ప మీకు సొంత ఎజెండా ఏమి లేదని ఎద్దేవా చేశారు. మా నాయకుడు లేగ రామ్మోహన్ రెడ్డి ని విమర్శిస్తే సహించిది లేదని హేచ్చరించారు. మీకు దమ్ముంటే నిర్మాణాత్మకమైన పాలకుర్తి అభివృద్ధి పై బహిరంగచర్చకు మేము సిద్ధమని అన్నారు.

## స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యులు కావాలి :



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి పక్క ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతుందని శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ తెలిపారు.సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పూజిత గౌడ్ తో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఈర్ల చెరువులో దోమలు కిమ్ క్రీట్టకల నివారణకు ఎం.ఎల్.ఓ (మస్కీటో/మలేరియా ఆయిల్) ను చెరువులో పిచికారీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు గ్రేటర్ హైదరాబాద్ అభివృద్ధికి పక్క ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తుందని తెలిపారు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చస్వచ్ఛదనం - చపచ్ఛదనం కార్యక్రమంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని ఇంట్లో చెత్తను మోరిలో వేయకుండా ఇంటి ముందుకొచ్చే మున్సిపల్ చెత్త బండికి అందచేయాలని ప్రజలను కోరారు.ప్రజల ముందుకు వచ్చి తమ కాలనీలు,బస్తీలు ఆదర్శవంతమైన, సుందరవనంగా తీర్చిద్దిదాలని అదేవిధంగా ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని మరియు నీటి నిల్వ డ్రమ్ములు మరియు కూలరలో వారంలో ఒకసారి పూర్తిగా నీళ్లు తీసేసి శుభ్రం చేసుకొని వాడుకోవాలని తద్వారా సీజనల్ వ్యాధులు/దోమల నివారణకు సాధ్యమవుతుందని,మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా,ఫైలేరియా తదితర సీజనల్ వ్యాధుల నివారణ కోసం ఇప్పటి నుంచే ప్రజలు అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని,వర్షా కాలంలో ఎలాంటి రోగాలు రాకూడదంటే ఇప్పటి నుండే మనం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అందుకు ప్రతి ఒక్కరూ తమ సొంత గృహాలు,తమ పరిసరాల పారిశుద్ధ్యం,పరిశుభ్రత పైన దృష్టి సారిస్తే సీజనల్ వ్యాధులను ఎదుర్కొనే అవకాశం ఉందని అన్నారు..ఈ కార్యక్రమంలో జి.హెచ్.ఎం.సి లేబర్ సెల్ చైర్మన్ నల్ల సంజీవ రెడ్డి,నియోజకవర్గ నాయకులు బలింగ్ యాదగిరి గౌడ్,రంగారెడ్డి జిల్లా లేబర్ సెల్ జనరల్ కృష్ణ ముదిరాజ్,వీరేందర్ గౌడ్,సయ్యద్ గౌస్,శేఖర్ ముదిరాజ్,అక్తర్,శ్రీనివాస్ గౌడ్,పట్వారీ శశిధర్,సుదర్శన్,నాగేశ్వర్ రావు,కిష్టయ్య, ఆంజనేయులు, నర్సింహ,శేఖర్, సాయి యాదవ్,పద్మ రావు, యలమంచి ఉదయ్,జి.హెచ్.ఎం.సి ఇంజినీరింగ్ ఏ.ఈ ప్రతాప్,ప్రాజెక్ట్ ఆఫీసర్ ఉషారాణి,శానిటేషన్ తదితరులు పాల్గొన్నారు..,డివిజన్ నాయకులు,యువ నాయకులు,మహిళా నాయకులు,కార్యకర్తలు,కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ సోమేశ్వర స్వామికి వెండి గంగాళం, వెండ చెంబు సమర్పణ



నమస్తే హైదరాబాద్ (పాలకుర్తి ప్రతినిధి): శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి వారికి సుమారు 1 కేజీల 97 గ్రాముల మిశ్రమ వెండి చిన్న గంగాళం, వెండ చెంబు ను భక్తులు సమర్పించినట్లు ఆలయ ఈవో భాగం లక్ష్మీ ప్రసన్న తెలిపారు. సోమవారం మహబూబాద్ జిల్లా కేంద్రానికి చెందిన భక్తులు రాయపాటి వెంకట్ రెడ్డి,వనజ దంపతులు స్వామివారికి సుమారు రూ.1,12,000 విలువైన వెండి చిన్న గంగాళం, వెండ చెంబు ను ను సమర్పించినట్లు ఆలయ ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆలయ అర్చకులు,సిబ్బంది పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆదేశాలమేరకు 124 డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని పీజేఆర్ నగర్ బతుకమ్మ పార్క్ వద్ద ఏర్పాటుచేసిన స్వచ్ఛదనం %-% పచ్చదనం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై మొక్కలు నాటి, జి.ఎచ్.ఎం.సి సిబ్బందితో పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ స్వచ్ఛదనం %-% పచ్చదనం కార్యక్రమం ద్వారా ఇంటింటికి మొక్కలు పంపిణీ చేయడమే కాకుండా అవి మనుగడ సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి కాలనీలో పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించాలన్నారు. దోమల నివారణ, అంటువ్యాదులు అరికట్టే చర్యలు, ఇంకుడు గుంతల నిర్వహణ కొత్త ఇంకుడు గుంతల ఏర్పట్ల పై అధికారులు శ్రద్ద వహించాలన్నారు. ఇంకుడు గుంతల అవసరం పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జి.ఎచ్.ఎం.సి అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, ఆర్.పి లు, సమాఖ్య లీడర్లు, మహిళా సంఘాల సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



నమస్తే హైదరాబాద్ హనుమకొండ ప్రతినిధి స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం జఫర్గడ్ మండల కేంద్రంలోని %వీూణూ% కార్యాలయంలో ఏర్పాటు చేసిన కల్యాణ లక్ష్మి, సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణి కార్యక్రమానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా జఫర్గడ్ మండలానికి చెందిన 36 మంది లబ్ధిదారులకు 36 లక్షల 41వేల 76 రూపాయల విలువగల కల్యాణ లక్ష్మి చెక్కులను అలాగే 111మంది ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు 27లక్షల 40 వేల 500 రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూఅవినీతి లేని పాలన అందించడమే నా ధ్యేయమని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. నియోజకవర్గంలో అవినీతికి ఆస్కారం లేకుండా ప్రజలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అందించాలని అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పాలన అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లతో పాటు రేషన్ కార్డులను అందించ బోతున్నామని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తామన్నారు. మండలంలో సమస్యలు ఏవైనా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని ప్రారంభించిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



(శేర్లింగంపల్లి న్యూస్ ) శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గౌలిదొడ్డి గచ్చిబౌలి డివిజన్ వార్డ్ కార్యాలయంలో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి లాంచనంగా ప్రారంభించి మొక్కలు



నాటారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమం ద్వారా పట్టణ ప్రాంతాల్లో పరిశుభ్రత, పచ్చదనాన్ని ప్రోత్సహించడమే లక్ష్యంగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విజయవంతం చేయాలని ప్రజలను, అధికారులను కోరిన కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి గారు.కాలనీ బస్తీలు లో సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల పరిశుభ్రత ఉంచుకోవడానికి ఈ కార్యక్రమం ఉద్దేశం.మన చుట్టూ పక్కల పరిశుభ్రత ఉంటేనే ఆరోగ్యం బాగుంటుంది .మన వార్డులను, మన ఇండ్లలను పరిశుభ్రత పాటించాలని తెలిపారు .ఐదు రోజులు పాటు సాగేలా వివిధ ప్రణాళికలతో పాటు కాలనీ బస్తీలు లో స్పెషల్ డ్రైవ్ నిర్వహించనున్నారు అన్ని కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తెలిపారు.మానవ మనుగడకు పర్యావరణమే కీలకమని, పర్యావరణాన్ని కాపాడుకోవడానికి స్వచ్ఛదానం పచ్చదనం దోహదపడుతుందని అన్ని అన్నారు. ప్రతి ఒక్కరూ చెట్లను నాటి పచ్చదనాన్ని పెంపొందిస్తే వాతావరణ కాలుష్యం తగ్గి ప్రజలంతా ఆరోగ్యంగా ఉంటారన్నారు.భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే ఆస్తి పర్యావరణాన్ని కాపాడటమే అని ... ప్రతి ఒక్కరు చెట్లు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సంజయ్, డిఈ విసాలాక్షి, ఏఈ జగదీష్, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్,యాదయ్య, గచ్చిబౌలి డివిజన్ కిసాన్ మూర్చ అధ్యక్షులు కిషన్ గౌలీ,జిహెచ్ఎంసి ఎస్ఎఫ్ఏ లు భారత్, రాందాస్, శ్రీనివాస్, కిష్టయ్య, రాఘు, జవాన్, సీనియర్ నాయకులు నర్సింగ్ నాయక్, ప్రసాద్, శ్రీనివాస్ , రాజు,నర్సింగ్ రావు, యాదయ్య, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ జావేద్, కమ్యూనిటీ ఆర్గనైజర్ శ్రీకాంత్, టాక్ ఇన్స్పెక్టర్ మురళీ, శ్రీనివాన్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు,మహిళా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛదనం- పచ్చదనం ప్రతి ఒక్కరి బాధ్యత : ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



నమస్తే హైదరాబాద్,శేరిలింగంపల్లి న్యూస్ : పారిశుద్ధ్యం కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. సోమవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని డోయన్స్ కాలనీలో జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి,డీసీ రజినీకాంత్ రెడ్డి, ఏ ఎంఓహెచ్ నగేష్ నాయక్ లతో కలిసి ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ . పచ్చదనం, పరిశుభ్రతతోనే అభివృద్ధి జరుగుతుందన్నారు. పట్టణ పారిశుద్ధ్యం ప్రజల చేతుల్లోనే ఉందన్నారు. ప్రజలు పట్టణ పారిశుద్ధ్యానికి సహకరించాలన్నారు.కాలుష్య రహిత శేరిలింగంపల్లిగా మార్చలన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పారిశుద్ధ్యం, పచ్చదనం పెంచడమే లక్ష్యంగా చేపట్టిన స్వచ్ఛ దనం, పచ్చదనం కార్యక్రమాన్ని పక్కాగా చేపట్టాలని , వ్యర్థాల తొలగింపు, దోమల నిర్మూలన, నాలాల క్లీనింగ్, చెరువుల సంరక్షణ, వనమహోత్సవం వంటివి చేపట్టాలన్నారు.మొక్కలు నాటడం మానవ కర్తవ్యమని అన్నారు. కాబట్టి ప్రతి వ్యక్తి తమ కర్తవ్యాన్ని తప్పకుండా నెరవేర్చాలని సూచించారు. మొక్కలను నాటి వాటిని పర్యవేక్షించినప్పుడే వాతావరణం ఆహ్లాదకరంగా మారి, సకాలంలో వర్షాలు కురిసి పంటలు పండి అన్ని వర్గాల ప్రజలు సమృద్ధిగా జీవనం సాగిస్తారని చెప్పారు. కాబట్టి ప్రతి వ్యక్తి మొక్కలు నాటి వాటిని పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఏసీ శంకర్ నాయక్, ఈఈ శ్రీనివాస్, యుబిడి డైరెక్టర్ అనిల్, మేనేజర్ విక్రమ్ చంద్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 69 వ సర్దార్ సర్వాయి పాపన్న శక్తి పూలమాల కార్యక్రమం



ఘట్కేసర్ ఆగస్టు 5 (నమస్తే హైదరాబాద్) మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న మహారాజు గౌడ్ 69 వ శక్తి పూలమాల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఘట్కేసర్ సీ ఐ శిగా సైదులు విచ్చేసి పూలమాల వేశారు. సైదులు మాట్లాడుతూ బహుజన నాయకుడు మన సర్దార్ సర్వాయి పాపన్నకు నా చేతుల మీదగా పూలమాల వేయడానికి ఘట్కేసర్ గౌడ సంఘం సభ్యులు నన్ను ఆహ్వానించి నందుకు నాకు ఎంతో సంతోషకరంగా ఉంది, ఆయన చేసిన పోరాటాలు ఎన్నో ఉన్నాయి, ఆయనను ప్రతివారం నిత్యం తలుచుకుంటూ ఈ యొక్క కార్యక్రమం చేస్తున్నందుకు సంతోషంగా ఉందని చెప్పారు, మన గౌడ జాతులు అందరూ ఏక్యమై ఈ కార్యక్రమాన్ని ఇలాగే కొనసాగించాలని కోరారు, గౌడ సంఘం పెద్దలు సిఐ సైదులు ని సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి గౌడ సంఘం పెద్దలు బంధువులు యువజన నాయకులు అందరూ పాల్గొనడం జరిగింది.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ



నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరి తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం శాసనసభ్యులు మందుల సామేల్ ముఖ్యమంత్రి సహాయనిది పథకం కింద పలువురికి మంజూరైన ఆర్థిక సహాయాన్ని పంపిణీ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేద ప్రజలకు వరం లాంటిదని ఈ పథకం కింద నిరుపేదలైన వారికి ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం మంజూరు చేశామని ఆయన అన్నారు దీంతో నిరుపేద ప్రజలు తమ ఆరోగ్యాలను కాపాడుకోవచ్చునని చెప్పారు దారిద్ర రేఖకు దిగువగా ఉండి ఆసుపత్రిలో ఖరీదైన వైద్యం చేయించుకోలేని వారికి ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్ పర్సన్ చాగంటి అనసూయ రాములు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై నరేష్ ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జిమ్మి లాల్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మూల రవీందర్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్ మీడియా ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య ,పేరాల వీరేష్ పత్తేపురం సుధాకర్ ,దాచేపల్లి వెంకన్న, బత్తుల శ్రీను తదితరులు పాల్గొన్నారు

# పలహారం బండి ఊరేగింపు ఉత్సవానికి టిడిపి నేతల ఘన స్వాగతం



నమస్తే హైదరాబాద్ : వనస్థలిపురం ఎన్జీవో కాలనీ శ్రీ శ్రీ శ్రీ ఎల్లమ్మ తల్లి బోనాల పండగ సందర్భంగా పలారం బండి ఊరేగింపు ఉత్సవాలకు బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ తెలుగుదేశం నాయకులు గద్దె విజయ్ నేత ఆధ్వర్యంలో తెలుగుదేశం శ్రేణులు భక్తులకు పలువురు రాజకీయ నాయకులకు ఘన స్వాగతం పలికారు. కశ్య బాలరాజ్, సుధీర్ హాలో జిమ్రాజు, సాయి సభ్యుల బృందం పాల్గొని పలహారం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీల నాయకులు భాస్కర్, అశోక్ రెడ్డి, గోవర్ధన్, కాలనీ పెద్దలు సుబ్బారావు, మూర్తి, కృష్ణ దాసు,బుగ్గయ్య యాదాద్రి గారు సర్పంచ్ శ్రీనివాస్, శేఖర్ నేత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ కే ఎన్ కల్చరర్ ప్రోగ్రామ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి.

# స్వచ్ఛధనం-పచ్చదనం కార్యక్రమం పై అవగాహన మరియు ర్యాలీ





మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలో, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం- పచ్చదనం కార్యక్రమాన్ని 05-08-2024 మున్సిపల్ అదనపు డైరెక్టర్ శ్రీ జాన్ శాంసన్, చైర్ పర్సన్ శ్రీమతి ముల్లి పావని, స్పెషల్ ఆఫీసర్ ప్రశాంత్ మరియు మున్సిపల్ కమిషనర్ సాబేర్ అలీ ఆధ్వర్యంలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఘట్కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని బస్ స్టాప్ నుంచి అంబేద్కర్ చౌక్ మార్గం ద్వారా ఘట్కేసర్ మున్సిపల్ కార్యాలయము వరకు విజ్ఞాన్ ఇంజనీరింగ్ కాలేజ్ విద్యార్థులు, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు, ఎస్ హెచ్ జి సంఘ సభ్యులు మరియు మున్సిపల్ సిబ్బందితో కలిసి భారీ ర్యాలీగా నిర్వహించడం జరిగింది. అనంతరం అన్ని వార్డులలో స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమాన్ని వార్డుల కౌన్సిలర్లు మరియు కోఆప్షన్ సభ్యులు తమ తమ వార్డులలో ప్రారంభోత్సవం చేశారు. మున్సిపల్ అదనపు డైరెక్టర్ జాన్ శాంసన్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నిషేధం గురించి. తడి పొడి చెత్తను ఇంటి వద్దనే వేరుచేసి (సోర్స్ లెవెల్ సెగ్రిగేషన్) గురించి. కుక్కల బెడద గురించి. డెంగ్యూ, మలేరియా దోమల నివారణ గురించి తగు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 1వ వార్డ్ కౌన్సిలర్ సి.ఎచ్ వెంకట్ రెడ్డి , 2వ వార్డ్ కౌన్సిలర్ కే రమాదేవి, 3వ వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి బొక్క సంగీత , 4వ వార్డ్ కౌన్సిలర్ బండారి ఆంజనేయులు గౌడ్, 5వ వార్డ్ కౌన్సిలర్ కే అనురాధ, 6వ వార్డ్ కౌన్సిలర్ కుమారి నస్రీన్ సుల్తానా , 11వ వార్డ్ కౌన్సిలర్ కడుపోల్ల మల్లేష్, 12వ వార్డ్ కౌన్సిలర్ ఎం పద్మారావు, 13వ వార్డ్ కౌన్సిలర్ షేక్ జహంగీర్, 18వ వార్డ్ కౌన్సిలర్ కే రవీందర్ , వార్డ్ ఆఫీసర్లు, ఆర్ పీ లు , అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు, మహిళా సంఘ సభ్యులు, ప్రజాప్రతినిధులు, మున్సిపల్ సిబ్బంది మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# లక్ష్మాపురం గ్రామంలో స్వచ్ఛదనం - పచ్చదనం ర్యాలి

నాగారం నమస్తే హైదరాబాద్: (ఆగష్టు 5) నాగారం మండల పరిధిలోని లక్ష్మాపురం, గ్రామ%శీ%లో సోమవారం స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మాపురం గ్రామ స్పెషల్ ఆఫీసర్ చందన మాట్లాడుతూ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 5 నుంచి ఆగస్టు 9వ తారీకు వరకు ప్రతిరోజు కార్యక్రమాలు ఉంటాయని ఈరోజు మొదటి రోజు అని అదేవిధంగా మన ఇండ్ల చుట్టూ పచ్చదనంగా ఉంచుకోవాలని పరిశుభ్రతను పాటించాలని ఇంట్లోకి దోమలు రాకుండా చూడాలని మురికి గుంతలల్లో నీరు నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలని వర్షాకాలం వ్యాధులు రాకుండా మనచుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మాపురం గ్రామపంచాయతీ సెక్రటరీ గోపి, స్కూల్ టీచర్ వెంకన్న ఫీల్డ్ అసిస్టెంట్ కలమ్మ ఆశ కార్యకర్త శోభ, విబీకే వెంకన్న, అంగన్వాడీ ఆయా లింగమ్మ, గిరి గ్రామ పంచాయతీ సిబ్బంది వీరయ్య, రవి గ్రామ ప్రజలు




చిన్నక్క, సుగుణమ్మ, చంద్రమ్మ, నరహరి, సోమయ్య, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పసునూరు,శాంతినగర్, నాగారం గ్రామాలలో కూడా స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, వార్డు మెంబర్లు, వి బి కే లు, గ్రామ శాఖ సిబ్బంది ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# కళాశాల భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే




నమస్తే హైద్రాబాద్ తిరుమలగిరి తిరుమలగిరి మున్సిపల్ కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం సోమవారం నాడు తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ తో పాటు ఇంటర్మీడియట్ అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు మున్సిపల్ కేంద్రంలోని నెల్లిబండ తండా రోడ్లో ఉన్న గిరిజన బాలికల కళాశాల హాస్టల్ భవనాన్ని పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తిరుమలగిరి మండల ప్రజల విద్యార్థుల చిరకాల వాంఛ అయిన ప్రభుత్వ జూనియర్ కళాశాలను గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విన్నవించగా జిల్లా మంత్రుల సహకారంతో వెంటనే కళాశాలను మంజూరు చేశారని ఆయన అన్నారు దీంతో నిరుపేద విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లకుండా మండల కేంద్రంలోనే ఉన్నత విద్యను అభ్యసించవచ్చునని ఆయన అన్నారు , గతంలో నిరుపేద విద్యార్థులు దూర ప్రాంతాలకు వెళ్లి ప్రైవేటు కళాశాలలో చదవలేక మధ్యలోనే విద్యకు స్వస్తి చెప్పేవారని అన్నారు తాను ఎమ్మెల్యేగా గెలిపించిన తర్వాత ఈ ప్రాంత ప్రజల అభిప్రాయం మేరకు కళాశాలను మంజూరు చేయించానని అన్నారు త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు, ఈ కార్యక్రమంలో ఇంటర్ బోర్డు డిడి లక్ష్మారెడ్డి, డీఈవో కృష్ణయ్య నరసింహ సునీల్ తిరుమలగిరి మున్సిపల్ చైర్పర్సన్ చాగంటి అనసూయ రాములు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై నరేష్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మూల అశోక్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ నాయకులు సుంకరి జనార్ధన్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాలకుర్తి రాజయ్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జిమ్మి లాల్, కాంగ్రెస్ పార్టీ మీడియా ఇన్చార్జి కందుకూరు లక్ష్మయ్య మున్సిపాలిటీ అధ్యక్షులు పేరాల వీరేష్ పత్తే పురం సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

# స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న.



నమస్తే హైదరాబాద్ : నాయకులం కాదు మేము మీ సేవకులమే అని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఐలయ్య పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న లు అన్నారు .సోమవారం తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామంలో స్వచ్ఛ ధనయ పచ్చదనం కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. రాబోవు కాలంలో పర్యావరణాన్ని పరిరక్షించి ఆరోగ్యాలను మంచిగా కాపాడుకోవడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని మొక్కలతో ఆక్సిజన్ విడుదలై ఆయురారోగ్యాలతో బతుకుతామని అన్నారు. ఈ సందర్భంగా మాదాపూర్ గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ సురేష్, జెడ్పి సీఈవో శోభారాణి, తహశీల్దార్ దేశ్య నాయక్, ఎంపీడీవో ఝాన్సీ లక్ష్మీబాయి, ఎంపీ ఓ వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9347445050,RNI APTEL/2012/45237..